# Bhagavad Geetha Questions

ప్రశ్న #1

శ్రీ కృష్ణుడు ఎన్ని  సార్లు విశ్వరూపం చూపిస్తాడు ?అవి ఎప్పుడు ?

జవాబు:

5సార్లు  చూపిస్తాడు

- యశోదమ్మకి -  2సార్లు
- అక్రూరుడికి  -  1 సారి
- రాయభార  సభలో - 1సారి
- అర్జునుడికి

ప్రశ్న #2

33 కోట్ల దేవతలు ఎవరు ?

జవాబు:

8 మంది వసువులు,11 మంది రుద్రులు, 12 మంది అదిత్యులు, 2 అశ్వని  దేవతలు, మరియుపరివారదేవతలు.

ప్రశ్న #3

నాగులకి ,సర్పములకి తేడా ఏమిటి? వాటిలో  పరమాత్ముని విభూతి  ఏది?

జవాబు:

ఎక్కువ తలలు కలిగినవి నాగులు . ఒకే     తల కలిగినవి సర్పాలు . నాగులలో అనంతుడు. సర్పాలలో వాసుకిని  నేనే అంటారు పరమాత్మా

ప్రశ్న #4

సనకసనందనులు  ఎందరు ? వారి  వయస్సు  ఎంత ?.

జవాబు:

నలుగురు

1. సనక
2. సునందన

- సనాత
- సనత్కుమారుడు

వారి  వయస్సు 5 సంవత్సరాలు .

ప్రశ్న #5

మనకు వున్న శరీరాలు ఎన్ని?..అవి ఏవి?

జవాబు:

శరీరాలు 3

- స్థుూల శరీరము

- సూక్ష్మ శరీరము
- కారణ శరీరము
- స్థూల శరీరము పోయిన జీవుడుమిగతా శరీరాల రూపం లో ఉంటాడు. ఈ మూడు పోతే తప్ప మోక్షం రాదు.
- మనకి కనిపించే శరీరం స్థూల శరీరం కంప్యూటర్ లో HARDWARE లాంటిది.సూక్ష్మ శరీరం SOFTWAR లాంటిది.కారణ శరీరం ROM లాంటిది. HARDWARE పని చెయ్యాలంటె SOFTWARE కావాలి.ROM కంప్యూటర్ లో SOFTWARE మరియు HARDWARE పనిచేయటానికి ఉపయోగపడుతుంది

ప్రశ్న #6

మనం చదువుకుంటున్న భగవత్ గీత భారతంలోనిది .ఆభారతం రచించిన వేదవ్యాసభగవానుని తండ్రి ఎవరు ?

జవాబు:

పరాషర్ - తండ్రి

సత్యవతి  - తల్లి

ప్రశ్న #7

భగవద్గీత సాంఖ్యానికి, వేదాంతానికి అంతరాన్ని ఎలా చెప్పింది ?

జవాబు:

సాంఖ్యులు ప్రకృతి కి అన్నిటి యందు స్వాధీనం ఉంటుంది అని నమ్ముతారు, ఆత్మలు ఎన్నో అంటారు. వేదాంతం దీన్ని ఇంకో మెట్టు పైకి తీస్కెళ్లి, ప్రకృతి జడము అని, దానికి కూడా పైన పరమాత్మ యే అన్నిటికీ కారణం అని చెప్తుంది. వేదాంతం ఆత్మలు ఎన్నో లేవు ఒకటే అనే అద్వైత స్థిథి కి తీస్కెళ్తుంది. (సాంఖ్య యొగం )

ప్రశ్న #8

భగవత్ గీత ని ఎన్ని షట్కములుగా విభజించారు? అవిఏవి?

జవాబు:

3 షట్కములుగా విభజించారు.

- భక్తి షట్కము
- ధ్యాన షట్కము
- జ్ఞాన షట్కము

ప్రశ్న #9

దుస్సల, జయత్రథుడు, సైంధవుడు ఎవరు వీరు?

జవాబు:

కౌరవుల చెల్లెలు  దుస్సల .

దుస్సల భర్త, సింధు దేశపు  రాజైన జయత్రథుడు .(సైంధవుడు).

ప్రశ్న #10

తాపాలు ఎన్ని రకాలు? అవి ఏవి?

జవాబు:

- ఆది భౌతికము

- ఆదిదైవతము
- ఆధ్యాత్మికము.

ప్రశ్న #11

విశ్వనిర్మాణం లో ఎన్ని తత్వాలు ఉన్నాయి? అవి ఎవి?

జవాబు:

విశ్వనిర్మాణం లో 24 తత్వాలు ఉన్నాయి.

- 5 జ్ఞానేద్రియాలు
- 5 కర్మేద్రియాలు
- 5 పంచభు◌ాతాలు
- 5 తన్మాత్రలు
- 4 అతఃకరణములు

ప్రశ్న #12

పిత్రూదేవతలు ఎంతమంది?వారిపేర్లు ఏమిటి?.

జవాబు:

పితృదేవతలు 7గురు,

- కవ్యవాహన
- అనిల
- సోమ
- యమ
- ఆర్యమ
- అగ్నిస్వాత్
- బర్హిస్వాత్.

ప్రశ్న #13

అనన్య భక్తులు ఎవరు?

జవాబు:

పరమాత్మమీాద భక్తి కలిగి అటు ఇటు చెరిగిపోని పరమాత్మతో ఆయనే సర్వస్వం అని తన్మయత్వములో ఉండే వారు. భగవంతుడు తప్ప అన్యము లేదుఅనుకునేవారు అనన్య

భక్తులు.

సక్కుభాయి,ప్రహ్లాదుడు,కుచేలుడు........

ప్రశ్న #14

విశ్వరచన ఎన్ని భాగాలుగా విభజించారు? అవి ఏవి?

జవాబు:

నాలుగు భాగాలుగా విభజించారు.

- పరా
- పశ్యంతి
- మధ్యమ
- వైఖరి

ప్రశ్న #15

జీవకోటి  (ప్రానకోటి )ఎన్ని భాగాలుగా విభజించారు ?అవి ఏవి ?

జవాబు:

నాలుగు భాగాలుగా విభజించారు.

- ఆండజ
- స్వేతజ
- ఋుగ్విజ
- జరయుజ

ప్రశ్న #16

గుణత్రయ విభాగ యోగం, ఎన్ని రకాలుగా చెప్పవచ్చు ?

జవాబు:

- గుణత్రయ యోగానికి  గుణత్రయ విచార యోగం
- గుణా జ్ఞాణయా యోగం ,గుణ విమర్దన యోగం
- త్రిగుణ వివేకయోగం
- గునాతీత యోగం
- ప్రకృతి గుణ భేద యో గం
- ప్రకృతి పురుష గుణ భేద యోగం
- జ్ఞానినిదర్శనయోగం

- సత్వరజస్తామోగునమయజగద్వ్యాస్దనాపుర్వాక
- గుణాతీతస్దితిప్రాప్తిసాధనా  నిదర్షన యొగం

అనీ 8రకాలుగా  చెప్పబడుతుంది ఈ యోగం .

ప్రశ్న #17

మూల ప్రకృతి అంటే ఏమిటి ?

జవాబు:

మూల ప్రకృతి అనగా సత్వ రజస్తమో గుణాలు మూడూ సమానంగా ఉన్న స్థితి. ఈ స్థితి లో అది అవ్యక్తము. ఎప్పుడైతే పరమాత్మ సృష్టి చేయ సంకల్పించుకుంటారో ఈ గుణములలో సమత్వము చెదిరి అది వ్యక్తము అవుతుంది, దానికి కావల్సిన శక్తి పరమేశ్వరుడు ఇస్తాడు, "గర్భము దధామ్యహం". అప్పుడు సర్వ ప్రాణి కోటి ఉత్పన్నము అవుతుంది.
అధ్యాయం 14 , శ్లోకం 3

ప్రశ్న #18

ఆత్మ కి పరమాత్మ కి గల అంతరం ఏమిటి ?

జవాబు:

ఆత్మ, పరమాత్మ, ఉపాధి దృష్టి లో చూస్తే వేరు కాని పరమాత్మ చైతన్యమే ఆత్మ చైతన్యము. ఆ చైతన్యముని మనం ద్వంద్వ మోహముతో బుద్ధి యందు, ఇంద్రియముల యందు, ప్రాణముల యందు ఆపాదించితే బుద్ధ్యాత్మ, దేహాత్మ మొదలగువాటిగా అంటాము. కాని చైతన్య దృష్టి తో ఆత్మ పరమాత్మ ఒక్కటే. పరమాత్మ తప్ప అన్యం లేదు.

ప్రశ్న #19

ఆత్మ కి పరమాత్మ కి గల అంతరం ఏమిటి ?

జవాబు:

పరమాత్మ  జీవాత్మ తో ఐక్యం కలగడం . ( అవడం )

త త్ = పరబ్రహమ

త్వం =నీవు (నీకు సంభందించింది )

అసి =ఐక్యత

ప్రశ్న #20

ప్రపంచానికి కొన్ని వికారాలు ఉన్నాయి.అవి ఏవి?

జవాబు:

- జాయతే = పుట్టుట
- వర్ధతే =పెరుగుట
- విపరిణతే = మార్పుచెందుట
- క్షీయతే =తరుగుట
- నస్యతే = నశించుట

ప్రశ్న #21

జ్ఞానం , యోగం ఎప్పుడు అవుతుంది?

జవాబు:

మనం, లేక మన ఆత్మ ఆ భగవంతుని తో వేరుకాదన్న నిజం

తెలుసుకుని  భయుడై,సర్వ జీవకోటిలోనూ ఆ భగవంతుని చూడగలిగినప్పుడు,జ్ఞానం పరిపక్వత చెంది అది జ్ఞానయోగం అవుతుంది.

ప్రశ్న #22

శ్రీకృష్టపరమాత్మ రథమున కున్న అశ్వములు ఎన్ని? వాటిపేర్లు చెప్పండి.

జవాబు:

శ్రీకృష్ణపరమాత్మ రథమున కున్న అశ్వముల 4  వాటి  పేర్లు

- సైభ్య
- సుగ్రీవ
- మేఘపుష్ప
- బలాహక

ప్రశ్న #23

ప్రపంచంలోనే కాదు మన శరీరంలో కూడ 4వర్ణాలు ఉంటాయి

అని అంటారు. అవి ఏవి?

జవాబు:

దేహం  - శూద్రుడు

ఇంద్రియాలు -   వైశ్యుడు

మనస్సు -  క్షత్రియుడు

అతఃకరణము – బ్రాహ్మణుడు

1.బ్రాహ్మణుడై పుట్టి బాహ్య ప్రవృత్తి కలిగిఉంటె అది శూద్రుడు.

2 . బాహ్య ప్రపంచానికి,అతః ప్రపంచానికి కమ్యునికేట్ చేసేవి ఇంద్రియాలు,అవివైశ్యుడు

3.శరీరాన్ని  రక్షీస్తూ ఉండేవి మనస్సు ,ప్రాణం అవిక్షత్రియుడు

4.ఆలోచన,విచారణ,అతఃకరణమైనటువంటిది బ్రాహ్మణుడు.

ప్రశ్న #24

జ్ఞానవిజ్ఞానయోగానికి ఈ పేర్లన్ని సరిపోతాయి అన్నారుగురువుగారు.ఆ పేర్లేమిటి?

జవాబు:

- విజ్ఞానయెాగం
- జ్ఞానవిజ్ఞానయెాగం
- సృష్టివిజ్ఞానయెాగం
- ప్రకృతివిజ్ఞానయెాగం
- సృష్టిఉత్పత్తియెాగం
- జగత్ ప్రసుాతి యెాగం
- పరాపరయెాగం
- పరాపరప్రకృతియెాగం
- సమగ్రదర్శనయెాగం

ఈ  పేర్లన్నిసరిపోతాయి.

ప్రశ్న #25

పాండవుల శంఖాల పేర్లు చెప్పండి?

జవాబు:

- ధర్మరాజు  -- అనంతవిజయం

- భీముడు --   పౌండ్రం
- అర్జునుడు – దేవదత్తము
- నకులుడు – సుఘోషము
- సహదేవుడు -- మణిపుష్పకం

ప్రశ్న #26

ఉపపాండవుల పేర్లను చెప్పండి?

జవాబు:

- ధర్మరాజు  -- ప్రతివింధ్య
- భీముడు --   సుతసోమ
- అర్జునుడు – శ్రుతకర్మ
- నకులుడు – శతానీక
- సహదేవుడు -- శ్రుతసేన

ప్రశ్న #27

వృషీకములు అంటే ఏమిటి?

జవాబు:

వృషీకములు అంటే ఇంద్రియాలు.

ప్రశ్న #28

ఆత్మవాన్  అంటే ఏమిటి?

జవాబు:

ఇతరుల మీద ఆధారపడని వాడు, తన స్థితిలో తానుండే వాడిని ఆత్మవాన్ అంటారు.

ప్రశ్న #29

దేహ భృత్  ఎవరు ?

జవాబు:

దేహాభిమానము వున్నవాడు (దేహమును ధరించువాడు )

ప్రశ్న #30

మూడు లోకాల యొక్క లక్షణములు ఏమిటి ?

జవాబు:

- భూలోకం - ఖర్మ లోకం
- స్వర్గాది లోకం -భోగ లోకం
- నరక లోకం - యాతనాది లోకం

chapter 14 slokams 14 & 15

ప్రశ్న #31

ఈ 3 దోషాలని , వైరాగ్యం అనే ఖడ్గ తో ఖండిస్తే గాని వైరాగ్యం కలగదు. అవి ఏవి?

జవాబు:

- క్షయ. దోషం
- సాతిషయ దోషం
- పతన దోషం

Chapter 15

ప్రశ్న #32

ప్రాప్తి ఎన్ని రకాలు ? అవి ఏవి ? వివరించండి ?

జవాబు:

1.ప్రాప్త రూప ప్రాప్తి

2.అప్రాప్త ప్రాప్తి. మొదటిది ఉన్నది లభించడం, రెండవది లేనిది లభించడం.

"భగవత్ అనుభవం మొదటిది అంటే అది ఎప్పుడూ ఉండేదే సాధన తో లభిస్తుంది అది ప్రాప్త రూప ప్రాప్తి“

Chapter 15

ప్రశ్న #33

లోకంలో  ప్రమాణాలు ఏన్ని ? అవి ఏవి ?

జవాబు:

లోకంలో  ప్రమాణాలు మూడు

1.ప్రత్య క్ష ప్రమాణం

2. శబ్ధ ప్రమాణం

3.అనుమాన ప్రమాణం

15 వ అధ్యాయం

ప్రశ్న #34

సత్త్వ రజోగుణముల లక్షణాలను చ్చెప్పండి?

జవాబు:

సత్త్వగుణ లక్షణం: ఒక  విషయం తెలుకోవాలని ఆసక్తికలిగిస్తుంది.సుఖముపై అసక్తి కలిగించి  సుఖం పోందేలా చేస్తుంది.ఏదైన విషయంలో ప్రావీణుడు అయ్యాడంటే సత్త్వగుణం వల్లనే చేయగలుగుతాడు.

రజోగుణం:   ఈ గుణం వల్ల  అన్నింటి  తో అనుబంధం ఏర్పడుతుంది.ఆశ,ఆసక్తి వల్ల ఉద్భవించింది రజోగుణం రాగాత్మకం.

ప్రశ్న #35

గుఢాకేష అంటే ఏమిటి ? గీత లో ఎన్ని సార్లు చెప్పారు ?

జవాబు:

గుడాకేశ అంటే నిద్ర ని జయించినవాడు ,తమొ◌ాగుణంను ఇంద్రియాలను జయించిన వాడు. శివుడు.

అప్రమత్తంగా వున్నవాడు (alert ) బుద్దిని ఏకగ్రతతో వుండెవాడు.ఇది గీత లో నాలుగు సార్లు చెప్పారు .

ప్రశ్న #36

మహ్‌బాహో,హృషీకేశ,కేశనిషు◌ాదనపేర్ల పరమార్ధములేమిటి?

జవాబు:

మహబాహో : సమర్ధుడు, మంచి బాహువులు కలవాడు.

అర్జునుడు కృష్ణపరమాత్మని మహ్‌బాహో అని సంభోదించినప్పుడు అర్ధం మహ్‌శక్తివంతుడు.

హృషీకేశ : హృషీకముల అంటే ఇంద్రియములు.

ఇంద్రియములను శాసించేవాడు(పరమాత్ముడు) .

కేశనిషు◌ాధన :  అపరా శక్తుల్ని , అజ్ఞానమును సంహరించువాడు . కేశుడు అనే రాక్షసుడిని సంహరించిన వాడు